సాక్షి ఏలూరు

ఆదివారం । 9 । ఏప్రిల్ । 2023



నమో వేంకటేశా

ద్వారకాతిరుమల: చినవెంకన్న క్షేత్రం శని వారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచే వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అన్ని విభాగాలూ కిటకిటలాడాయి.



నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు మొలడ్రేటి వెంకటరంగ ప్రసాద్ (రాజమండ్రి), ఎం.వెంకట సూర్యప్రకాష్ (విజయనగరం) రూ.1,00,116 చొప్పున విరాళంగా అందజేశారు.

లక్ష మల్లెల పూజ



పాలకొల్లు సెంట్రల్: స్థానిక బంగారువారి చెరువు గట్టున కొలువైన మావూరమ్మ ఆలయంలో శనివారం జాతర ఉత్సవాల్లో భాగంగా లక్ష మల్లెల పూజ నిర్వహించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (ఆదివారం సాయంత్రం)	సహరి (సోమవారం వేకువజాము)
ఏలూరు	6.27	4.29
జంగారెడ్డిగూడెం	6.23	4.31
కైకలూరు	6.25	4.40

న్యూస్‌రీల్

12 నుంచి రక్తదాన శిబిరాలు



మాట్లాడుతున్న పుష్పరాజ్

సాక్షి, భీమవరం: బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా భీమవరం ఏఎస్ఎన్ రాజు చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిం చనున్నట్టు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ తెలిపారు. శనివారం భీమవ రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 30 వరకు పట్టణాలు, గ్రామాల్లో నిర్వ హించే రక్తదాన శిబిరాల్లో అంబేడ్కర్ అభి మానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంబే డ్కర్ జయంతిని పురస్కరించుకుని సమాజ సేవలో ముందుండాలని కోరారు. ఏఎస్ఎన్ రాజు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నేతల సువర్ణరాజు, రాష్ట్ర కార్యదర్శి నంది జయరాజు , నన్నేటి నాగరాజు, ప్రసాదరావు, పిట్టా వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

పాలకోడేరు/అత్తిలి: పదో తరగతి పరీక్షల్లో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుది ట్టమైన చర్యలు తీసుకుని పర్యవేక్షించాలని కలె క్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శనివారం పాలకోడేరు మండలం పాలకోడేరు, మోగల్లు హైస్కూళ్లు, అత్తిలి మండలం ఆరవల్లి హైస్కూళ్లలో పరీక్షల తీరును ఆమె పరిశీలించారు. కేంద్రాల వద్ద ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, ఎక్కడా పొరపాట్లకు తావివ్వొద్దన్నారు. అన్ని కేంద్రాల వద్ద సురక్షిత తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరవల్లిలో సీసీ టీవీల ద్వారా పరీక్షల తీరును రాష్ట్ర పరిశీలకుడు కె.రవీంద్ర నాథ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. వైద్య శిబిరా లను పరిశీలించి మందులపై ఆరా తీశారు. ఆమె వెంట డీఈఓ ఆర్.వెంకటరమణ, పాలకోడేరు తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఎంపీడీఓ ఎంఎన్ గంగాధరరావు, పరీక్షల నిర్వహణ అధికారి వైఎస్సార్‌సీఎం దత్, హెచ్‌ఎంలు ఉన్నారు.

22,512 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు జిల్లాలో శని వారం జరిగిన పదో తరగతి ఇంగ్లిష్ పరీక్షకు 120 కేంద్రాల్లో 22,844 మంది విద్యార్థులకు 22,512 మంది హాజరయ్యారు. హాజరు శాతం 98.55గా నమోదైంది. ఫ్లయింగ్ స్క్వాడ్ బృం దాలు 49, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు 4, జిల్లా విద్యాశాఖాధికారి 4, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ 4 మొత్తంగా 61 పరీక్షా కేం ద్రాల్లో తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జ రిగాయని, ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులూ న మోదు కాలేదని డీఈఓ ఎస్వీ రవిసాగర్ తెలిపారు.

98.47 శాతం హాజరు

సాక్షి, భీమవరం: పశ్చిమగోదావరి జిల్లాలో పదో తరగతి ఇంగ్లిష్ పరీక్షకు 98.47 శాతం విద్యార్థులు హాజరయ్యారని డీఈఓ ఆర్.వెంక టరమణ తెలిపారు. 20,658 మందికి 20,338 మంది హాజరయ్యారన్నారు. మూడు కేంద్రా లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయగా 34 కేంద్రాల్లో ఫ్లయింగ్‌స్క్వాడ్, 5 కేంద్రాల్లో జిల్లా స్థాయి పరిశీలకులు తనిఖీ చేశారన్నారు.

కెమెరాకు చిక్కాడు

ఆచంట మండలం మటపర్తివారిపాలెంలోని కేంద్రంలో భీమలాపురం గ్రామానికి చెందిన విద్యార్థి మాస్ ప్రాక్టీస్ చేస్తున్నట్టు భీమవరం కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూమ్ ద్వారా పసిగ ట్టారు. పరీక్షా కేంద్రంలోని సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తుండగా ఓ విద్యార్థి మాల్‌ప్రాక్టీస్ చేస్తు న్నట్టు గుర్తించి వెంటనే స్క్వాడ్ ద్వారా తనిఖీ చేయించారు. విద్యార్థిని డిబార్ చేయడంతో పాటు ఇన్విజిలేటర్‌ను రిలీవ్ చేశారు.

ఐపీఎస్‌ల బదిలీలు

- ఏలూరు రేంజ్ డీఐజీగా అశోక్‌కుమార్
- ప్రస్తుత డీఐజీ పాలరాజు గుంటూరు రేంజ్‌కు..
- ఏలూరు ఎస్పీగా మేరి ప్రశాంతి
- ప్రస్తుత ఎస్పీ ఏపీఎస్పీ బెటాలియన్‌కు..
- వచ్చే వారం బాధ్యతల స్వీకరణ



ప్రస్తుత డీఐజీ పాలరాజు



ప్రస్తుత ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ



కొత్త డీఐజీ అశోక్‌కుమార్



కొత్త ఎస్పీ మేరి ప్రశాంతి

సాక్షి ప్రతినిధి,ఏలూరు: ఏలూరు రేంజ్ నూతన డీఐజీగా 2006 బ్యాచ్‌కు చెందిన జీవీజీ అశోక్‌కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుత డీఐజీ జి.పాలరాజు గుంటూరు రేంజ్‌కు బదిలీ అయ్యారు. అలాగే ప్రస్తుత ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ ఏపీఎస్పీ 5 బెటా లియన్ కమాండెంట్‌గా విజయనగరానికి బదిలీ కాగా ఆయన స్థానంలో డి.మేరి ప్రశాంతి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్‌లను బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే వారంలో ఇద్దరు అధికారులు బాధ్యతలు స్వీకరించనున్నారు.

వివాదరహితుడిగా అశోక్‌కుమార్

2006 బ్యాచ్‌కు చెందిన అశోక్‌కుమార్ కడప, అనం తపురం ఎస్పీగా, విజయవాడ డీసీపీగా, తిరుమల తిరుపతి దేవస్థానంలో, రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ డీసీపీగా పనిచేశారు. మూడున్నరేళ్ల నుంచి ఏసీబీ, అడిషనల్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఏసీబీలో ఉండగా డీఐజీ పదోన్నతి లభించింది. ఈ క్రమంలో డీఐజీ హోదాలో ఏలూరు రేంజ్‌కు బదిలీ అయ్యారు. మరో వారం రోజుల్లో విధుల్లో చేరనున్నారు. వివాదరహితుడిగా శాఖాప రంగా మంచి పేరు ఉండటంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంతో కీలక కేసులు ఛేదించారు. కడప, అనం తపురం ఎస్పీగా విధులు నిర్వహించిన క్రమంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారు.

గంజాయిపై పాలరాజు ఉక్కుపాదం

ఏలూరు రేంజ్ ప్రస్తుత డీఐజీ జి.పాలరాజు గుం టూరు రేంజ్ డీఐజీగా బదిలీ అయ్యారు. గతేడాది ఏప్రిల్ 4న ఏలూరు రేంజ్ డీఐజీగా బాధ్యతలు స్వీక రించి పరిపాలనాపరంగా తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రధానంగా రేంజ్ పరిధిలోని అమ లాపురంలో జరిగిన ఘర్షణను అదుపులోకి తెచ్చి శాంతిభద్రతలను పరిరక్షించడం, ఎమ్మెల్యేపై దాడి ఘటనపై సీరియస్‌గా వ్యవహరించడం, అలాగే ప్రధానమంత్రి భీమవరం పర్యటన సందర్భంగా బందోబస్తు స్వయంగా పర్యవేక్షించడం వంటి చర్య లతో సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొం దారు. విధి నిర్వహణలో రాజీపడకుండా వ్యవ హరించారు. గంజాయి అక్రమ రవాణా కట్టడిపై ఎక్కువ దృష్టి పెట్టి ఏలూరు రేంజ్ పరిధిలో లక్షల కిలోల గంజాయిని సీజ్ చేసి ధ్వంసం చేశారు. అలాగే పోలీస్‌స్టేషన్లల్లో రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా సిబ్బంది మెలిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోక్సో యాక్ట్, కీలక కేసుల్లో వెంటనే శిక్షపడేలా చర్యలు తీసుకున్నారు. శాఖాపరంగా అవినీతిపై ఉక్కుపాదం మోపారు. సిబ్బంది పనితీరుపై ఫిర్యాదు వస్తే వెంటనే విచారించి చర్యలు తీసుకున్నారు. ఏడాది పదవీ కాలంలో దాదాపు 17 మంది ఎస్సైలు, సీఐలకు వీఆర్, సస్పెన్షన్ వేటు వేశారు.

సారా నిర్మూలనపై ప్రత్యేక ఫోకస్

ప్రస్తుత ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ 2021 జూలై 15న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాల విభజన నేపథ్యంలో ఏలూరు ఎస్పీగా కొనసాగారు. ప్రధానంగా జిల్లాలో కోడిపం దేల కట్టడి, సారా నిర్మూలనపై ప్రత్యేక ఫోకస్ పెట్టడంతో పాటు సారా తయారీదారులకు స్వయం ఉపాధి కల్పించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శాఖాపరంగా సిబ్బంది సంక్షేమంపైనా దృష్టి సారించి వివాదరహితుడిగా ఆయన కొనసాగారు.

20 ఏళ్ల తర్వాత మహిళా ఎస్పీ

2013 గ్రూప్–1 బ్యాచ్‌కు చెందిన పి.మేరి ప్రశాంతి ఏలూరు ఎస్పీగా నియమితుల య్యారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఏలూరుకు మహిళా ఐపీఎస్ అధికారి ఎస్పీగా నియమితులయ్యారు. ప్రస్తుతం మేరి ప్రశాంతి విజయవాడ కమిషనరేట్‌లో లా అండ్ ఆర్డర్ డీసీపీగా పనిచేస్తున్నారు. ట్రైనీ డీఎస్పీగా మేరి ప్రశాంతి కొంతకాలం పనిచేశారు. ఆమె విజ యనగరం, మహబూబ్‌నగర్ డీఎస్పీగా పనిచేసి విజయవాడ ఇంటెలిజెన్స్ డీఎస్పీగా, అనంతరం సీఐడీలో ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం విజయవాడ కమిషనరేట్‌లో లా అండ్ ఆర్డర్ డీసీపీగా ఉన్నారు. వచ్చే వారంలో ఏలూరు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

● మనవడా.. మళ్లీ నువ్వే రావాలి



తమ జీవితాల్లో సంక్షేమ కాంతులు నింపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వృద్ధులు నీరాజనాలు పడుతున్నారు. వృద్ధాప్యంలో మనవడిగా ఆసరాగా ఉంటున్న సీఎంకు ధన్యవాదాలు చెబుతున్నారు. శనివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడులో తన ఇంటి వద్ద అతికించిన జగన్ పోస్టర్‌ను చూసి మనవడా.. మళ్లీ నువ్వే రావాలి అంటూ నమస్కరిస్తున్న వృద్ధురాలి దృశ్యమిది. -పెదపాడు

బాలికలతో బాలుర అసభ్యకర ప్రవర్తన

బాలికల తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

సాక్షి, భీమవరం: ఇద్దరు బాలికలపై ముగ్గురు బాలురు లైంగిక దాడి చేశారంటూ బాధిత బాలికల తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను శనివారం చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉపాధి కోసం ఇతర జిల్లా నుంచి వచ్చిన ఒక కుటుంబం పట్టణంలోని మెంటేవారితోట ప్రాం తంలో నాలుగు నెలలుగా అద్దెకు ఉంటోంది. ఈ నెల రెండో తేదీన నాలుగు, ఐదేళ్ల వయస్సు కలిగిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు తమ ఇంటికి సమీపంలో ఆడు కుంటుండగా అదే ప్రాంతానికి చెందిన ఎనిమిది, తొమ్మిది సంవత్సరాల వయస్సు కలిగిన ముగ్గురు బాలురు అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక దాడికి యత్నించారు. మరుసటి రోజు బాలికలు నీరసంగా ఉండడంతో తల్లి ఆరా తీయగా తమపై జరిగిన లైం గిక దాడి యత్నాన్ని వివరించారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దిశ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ సంఘటనా ప్రాంతం లో వివరాలను సేకరిస్తున్నారని సీఐ శ్రీను చెప్పారు.

● సుందరంగా సమాధులు



లోకరక్షకుడు క్రీస్తు పునరుత్థానానికి చిహ్నంగా జరుపుకునే ఈస్టర్ పండుగకు క్రైస్తవ విశ్వాసులు సిద్ధమయ్యారు. ఆదివారం వేకువజామున ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు తమ పితృదేవతల సమాధులను శనివారం ముస్తాబు చేశారు. సమాధులకు రంగులు వేసి, పూలు, కొవ్వొత్తులు, అగరబత్తీలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉండిలోని శ్మశాన వాటికలో సమాధులను ముస్తాబు చేస్తున్న విశ్వాసుల దృశ్యమిది. - ఉండి

నీళ్ల ట్యాంకర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

17 మందికి గాయాలు

ఉంగుటూరు: ఏలూరు జిల్లా ఉంగుటూరు మం డలం నాచుగుంట వద్ద జాతీయ రహదారిపై నీళ్ల ట్యాంకర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో 17 మం దికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. శని వారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన రావు లపాలెం డిపో బస్సు ఏలూరు వెళుతుండగా మార్గ మధ్యలో నాచుగుంట వద్ద హైవేపై మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దీం తో బస్సులోని 17 మందికి గాయాలు కాగా వీరం దరినీ తాడేపల్లిగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలిం చారు. ప్రయాణికులు కాండ్రేగుల వెంకటరమణ, నువ్వుల సాత్విక (తిరణంపాలెం), గొట్ట వెం కటలక్ష్మి (కంసాలిగుంట), గుర్రం నర్సింహమూర్తి (అన్నేవారిగూడెం), గున్నం నాగలక్ష్మి ఎం.సంధ్య (ఏలూరు), కొత్తపల్లి నాగేశ్వరరావు, డ్రైవర్ (వేంపా డు), టి.పద్మావతి, ఆకుల లక్ష్మి, ఆకుల రాము, ఈ.రంగ (ఏలూరు), నక్కపల్లి బంగారురాజు (గుం డుగొలను), కె.రాజేశ్వరి (కడకట్ల), నాతిరెడ్డి సుబ్బా యమ్మ (ఐ.పంగిడి), ఎన్కే వరలక్ష్మి, గౌరీశంకర్ (రావులపాలెం), కె.దివ్య (తిరణంపాలెం)కు గాయాలు కాగా వీరందరినీ తాడేపల్లిగూడెం ప్రభు త్వాస్పత్రికి తరలించారు. ఎస్సై స్వామి, ఏఎస్సై చౌదరి ప్రమాద స్థలిని పరిశీలించి ట్రాఫిక్‌కు ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకున్నారు.



ట్యాంకర్‌ను ఢీకొన్న రావులపాలెం డిపో బస్సు



క్షతగాత్రులను 108లో తరలిస్తున్న దృశ్యం

కోవిడ్‌తో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కుక్కునూరు: కోవిడ్ సోకడంతో తెలంగాణలోని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కుక్కునూరు మండలానికి చెందిన వ్యక్తి శనివారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండ లంలోని కొండపల్లి గ్రామానికి చెందిన పేరాల శం ఖు (62) గత కొంతకాలంగా పక్షవాతంతో బాధప డుతున్నాడు. అతడికి ఇటీవల ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ముందుగా భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అయిన ప్పటికీ నయం కాకపోవడంతో అక్కడి నుంచి ఖమ్మంలో రెండు ఆసుపత్రులలో చేర్చి చికిత్స అం దించినట్టు సమాచారం. ఓ ఆసుపత్రిలో శంఖుకి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్టు సమాచారం. దీంతో కుటుంబసభ్యులు ఖమ్మం ప్రధాన ఆసుపత్రిలో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ విష యమై కుక్కునూరు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ శ్రీని వాస్‌ను వివరణ కోరగా.. శంఖు అనే వ్యక్తి కోవిడ్‌తో మృతి చెందిన విషయం వాస్తవమేనని చెప్పారు. శం ఖుకి ఫిట్స్‌తో పాటు కాలికి సెర్ఫ్ అనే వ్యాధి రావడంతో కుటుంబసభ్యులు తెలంగాణలోని వివిధ ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్లి చికిత్స అం దించారని, దీంతో అతనికి అక్కడే కోవిడ్ సోకినట్టు అనుమానం వ్యక్తం చేశారు. శంఖు మృతితో శని వారం కొండపల్లిలోని అతని కుటుంబసభ్యులకు ర్యాపిడ్ టెస్టులు నిర్వహించామన్నారు. ఈ టెస్టులలో అందరికీ నెగెటివ్ వచ్చిందన్నారు. అయినప్పటికీ కుటుంబసభ్యులను కొన్ని రోజులు హోమ్ ఐసోలేష న్‌లో ఉండాలని సూచించినట్టు చెప్పారు. శంఖు ఇం టి ఆవరణలో శానిటేషన్ చర్యలు చేపట్టామన్నారు.



పేరాల శంఖు కుటుంబసభ్యులకు ర్యాపిడ్ టెస్ట్ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

● సంక్షేమ కాంతులు



పెదవేగి: దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం చక్రాయిగూడెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



ముసునూరు: నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం బాసవరప్పాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

ఏలూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08812-253723 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఉంగుటూరు	రూ. 755/-
కైకలూరు	రూ. 830/-
దెందులూరు	రూ. 860/-
ఏలూరు	రూ. 905/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పోలవరం	రూ. 655/-
నూజివీడు	రూ. 815/-
చింతలపూడి	రూ. 860/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇంటచ్ బ్రాంచ్ (19232), ఆర్ఆర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54, 2002) క్రింద స్థిరాస్తుల అమ్మకము)

రుణగ్రహీతలు : 1. శ్రీమతి అవారి వరలక్ష్మి, భర్త : నాగబాబు, డి.నెం.18-19-9/2, ... తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా. 2. శ్రీ అవారి నాగబాబు, ... (హోమ్ లోన్ ఖాతా నెం. 37920711510 & మరియు ఖాతా నెం.37952715865) డిమాండు నోటీసు : తేది.05.05.2022. బకాయి మొత్తం : తేది.05-05-2022 నాటికి రూ.36,20,214/- ...

స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర :	ఇ-వేలం తేది & సమయం
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు మండలం, ... ఆర్ఎస్ నెం.115/3లో ... ఎల్‌పి నెం. 29/2002 ...	రూ. 29,96,000/-	తేది.21.04.2023 ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం. వరకు వేలం ముగిసే వరకు ప్రతి 5 నిముషాలకు అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.
	ధరావత్తు : రూ. 2,99,500/-	
	బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-	

ఇ-వేలంలో పాల్గొనుటకు చివరి తేదీ మరియు సమయం: తేది.21-04-2023, సాయంత్రం 4.00 గం.ల వరకు

... www.mstcecommerce.com ...

ప్రదేశం : ఏలూరు, తేది. 06.04.2023 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, # 48-14-111, శ్రీ నిత్యా కాంప్లెక్స్, విశాఖపట్నం - 530013

ఫోన్ నెం. : 0891-2567546 / 2505919. ఈ - మెయిల్ : iob2579@iob.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ సంబంధి రూల్ 8(6) / రూల్ 9(1) నిబంధనల ప్రకారం)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) / 9(1) లలోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి రుణగ్రహీత : మెస్సర్స్ శ్రీ ఆదిత్య పౌల్ట్రీ ఫార్మ్స్ (పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్) ప్రాతినిధ్యం వహిస్తున్నవారు 1) శ్రీమతి ముల్లపూడి లక్ష్మీ కుమారి (మేనేజింగ్ పార్ట్‌నర్) & 2) శ్రీ మిరియాల రాధాకృష్ణ (పార్ట్‌నర్), ఆర్.ఎస్.నెం.286, వెంకట కృష్ణపురం గ్రామం, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. మేనేజింగ్ పార్ట్‌నర్ / పార్ట్‌నర్ & తనఖాదారు / హామీదారుల యొక్క పేర్లు మరియు చిరునామా : 1) శ్రీమతి ముల్లపూడి లక్ష్మీ కుమారి, భర్త. ఎమ్. సత్యనారాయణ, డి.నెం.3-24, రామన్నగూడెం, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534426. 2) శ్రీ మిరియాల రాధాకృష్ణ, తండ్రి. ఎమ్. సత్యనారాయణ, డి.నెం.9-1, పోలసానిపల్లి గ్రామం, భీమడోలు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534425. 3) శ్రీ మిరియాల సత్యనారాయణ, తండ్రి. తాతయ్య, డి.నెం.9-1, మెయిన్ రోడ్డు, పోలసానిపల్లి గ్రామం, భీమడోలు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534425. 4) శ్రీమతి మిరియాల శకుంతల దేవి, భర్త. ఎమ్. సత్యనారాయణ, డి.నెం.9-1, మెయిన్ రోడ్డు, పోలసానిపల్లి గ్రామం, భీమడోలు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534425. 5) శ్రీ ముల్లపూడి సత్యనారాయణ, తండ్రి. సింహాచలం, డి.నెం.3-24, రామన్నగూడెం, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534426 వారు తేది.31.03.2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.7,39,16,060/- (అక్షరాల ఏడు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల పదహారు వేల అరవై రూపాయలు మాత్రమే) కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై తేది.25.04.2023 న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

స్థిరాస్తుల వివరములు

అస్తి నెం.1 : (శ్రీమతి తారంకి లక్ష్మీ కుమారి అలియాస్ ముల్లపూడి లక్ష్మీ కుమారి, భర్త. సత్యనారాయణ గారి పేరున ఉన్న అస్తి (దస్తావేజు నెం.1775/1991 తేది.21.05.1991 భీమడోలు ఎస్.ఆర్.ఓ ప్రకారం అస్తి)

పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు ఎస్.ఆర్.ఓ పరిధి క్రింద ద్వారకా తిరుమల మండలం, వెంకట కృష్ణపురం గ్రామం వద్ద గల ...

రిజర్వు ధర రూ.2,43,53,000/- ధరావత్తు : రూ.24,35,300/-

అస్తి నెం.2 : (శ్రీమతి మిరియాల శకుంతల దేవి, భర్త. సత్యనారాయణ గారి పేరున ఉన్న అస్తి (దస్తావేజు నెం.1954/2007 తేది.30.04.2007 భీమడోలు ఎస్.ఆర్.ఓ ప్రకారం అస్తి)

...

రిజర్వు ధర రూ.33,05,000/- ధరావత్తు : రూ.3,30,500/-

అస్తి నెం.3 : (శ్రీ మిరియాల శకుంతల దేవి, భర్త. సత్యనారాయణ గారి పేరున ఉన్న అస్తి (దస్తావేజు నెం.7972/2012 తేది.07.09.2012 ఏలూరు ఎస్.ఆర్.ఓ ప్రకారం అస్తి)

...

రిజర్వు ధర రూ.13,19,000/- ధరావత్తు : రూ.1,31,900/-

...

4) విక్రయానికి సంబంధించిన పూర్తి వివరములు, నిబంధనలు మరియు షరతుల కొరకు దయచేసి సర్వీస్ ప్రొవైడర్ వెబ్ సైట్ లో అందించిన లింకును చూడగలరు: (1) https://www.ibapi.in (2) https://www.mstrecommerce.com/ auctionhome/ibapi లేదా బ్యాంక్ యొక్క వెబ్ సైట్ www.iob.in. తదుపరి వివరాల కొరకు దయచేసి సంప్రదించండి : "ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్., అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ శాఖ, 48-14-111, శ్రీ నిత్య కాంప్లెక్స్, విశాఖపట్నం-530013. ఫోన్ : 0891-2567546 / 2505919, మొబైల్ నెంబరు : 86398 08315.

తేది : 06.04.2023, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

సార్వత్రిక విద్యాపీఠం పరీక్షలకు 2,657 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులకు సంబంధించి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శనివారం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు 913 మందికి 828 మంది హాజరయ్యారు. 85 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ పరీక్షకు 1,993 మందికి 1,829 మంది హాజరయ్యారు. 164 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, హై పవర్ కమిటీ, డీఈసీ కమిటీలు వివిధ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్‌వీ రవిసాగర్ తెలిపారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి

జంగారెడ్డిగూడెం: చికిత్స పొందుతూ ఒక బాలుడు మృతి చెందినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. ఎ.పోలవరానికి చెందిన టి.నాగదుర్గారావు (16) గత నెల 31న కలుపు మందు తాగి అస్వస్థతకు గురైనట్టు తెలిపారు. టి.సోమాలమ్మ నాగదుర్గారావును పెంచుకుంటోందని, అతను సెల్‌ఫోన్‌తో ఆడుకుంటుండగా మందలించడంతో మన స్థాపానికి గురై కలుపు మందు తాగినట్టు తెలిపా రు. గుంటూరు జీజీహెచ్‌కు అతడిని తరలించగా చికిత్స పొందుతూ శనివారం నాగదుర్గారావు మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

జంగారెడ్డిగూడెం: స్థానిక బుట్టాయగూడెం రోడ్డులో అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దొండపు శ్రీనివాస్ పట్టణంలో ఒక వ్యాన్‌లో తిరుగుతూ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ రమేష్, వీఆర్వో బాజి తెలిపారు. వ్యానులో తరలిస్తున్న 800 కిలోల రేషన్ బియ్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని 6ఎ కేసుతోపాటు క్రిమినల్ యాక్ట్ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

దాడి కేసులో నలుగురి అరెస్టు

ఏలూరు టౌన్: ఏలూరు తంగెళ్లమూడి ద్వారకానగర్ ప్రాంతంలో మద్యం మత్తులో జరిగిన గొడవలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏలూరు రూరల్ ఎస్సై లక్ష్మణబాబు తెలిపారు. శనివారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిందితుల వివరాలను ఆయన తెలిపారు. ఈనెల 3న ద్వారకానగర్‌లో మద్యం మత్తులో కొందరు వ్యక్తులు మోటారు సైకిళ్లు రోడ్డుకు అడ్డుగా పెట్టడంతో అటుగా వెళుతున్న వారితో గొడవ జరిగింది. ఈ గొడవలో బీడీ కాలనీకి చెందిన పులవర్తి ధనుష్ నవీన్‌కుమార్, బంటుపల్లి గిరి నరసింహారావుపై దాడి చేయడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, ఏలూరు ఇన్‌ఛార్జి డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు ఆదేశాలపై ఏలూరు వన్‌టౌన్ సీఐ బోణం ఆదిప్రసాద్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడిన ఏలూరు బాలయోగి వంతెన ప్రాంతానికి చెందిన గొతు శేషు, చాణక్యపురి కాలనీకి చెందిన నేల మధుబాబు, రావాడ దేవేంద్ర, కారు నాగరాజును పోలీసులు అరెస్టు చేశారు. మరోవ్యక్తి పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

హైదరాబాద్ వెళ్లి పింఛన్ అందజేత



హైదరాబాద్‌లో పింఛన్ అందజేస్తున్న వాకపల్లి వలంటీర్ రామకోటి

గణపవరం: మండలంలోని వాకపల్లికి చెందిన రామారావు క్యాన్సర్‌తో బాధపడుతూ కొంతకాలంగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. అతనికి ఈనెల పింఛన్ సొమ్మును గ్రామ వలంటీర్ రామకోటి హైదరాబాద్ వెళ్లి రామారావుకు అందజేశారు. వృద్ధుడికి డబ్బు ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో వెళ్లి పింఛను అందజేసినట్లు రామకోటి తెలిపాడు. రామకోటిని సర్పంచ్ ఆది మూలం శ్రీనివాస్ అభినందించారు.

ట్రాక్టర్ కింద పడి బాలుడి మృతి

చాట్రాయి: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని చనుబండలో జరిగింది. చెనుబోయిన సత్యనారాయణ కుమారుడు ఈశ్వర్ (7) శనివారం మొక్కజొన్న పంటను తరలిస్తుండగా ట్రాక్టర్ ఇంజిన్ పక్కనే కూర్చున్నాడు. పొలం గట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి ట్రాక్టర్ టైర్ కింద పడి బాలుడు ఘటనాస్థలంలోనే మృతి చెందాడు.

ఉద్యోగ అవకాశములు

THE ELURU CO-OP URBAN BANK
TECUBANK
ది ఏలూరు కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

బ్రాంచి మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరడమైనది.

Qualification : Commerce Graduate, MBA (Preference), Computer Knowledge బ్యాంకింగ్ రంగ అనుభవం (Branch Managers, Assistant Managers, VRS Optees)

ప్రాధాన్యత : Business Development నందు ప్రావీణ్యత అభిలాషణీయము.

Age : 55 సం॥లోపు

Salary : అనుభవము, నిపుణతను బట్టి జీతము నిర్ణయించబడును. అర్హత గలవారు తమ పూర్తి బయోడేటాను 15-04-2023 తేదిలోగా gmail:hr@tecubank.com కు పంపగలరు.

అడ్రసు : చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, TECU BANK అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 1వ ఫ్లోర్, అగ్రహారం, ఏలూరు - 534 001

ఏలూరు
తేది : 9-4-2023

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

... తేది.26.04.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ...

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం ఫోన్ : 08816-234189

1 రుణగ్రహీత : శ్రీ జీతు వీరాస్వామి నాయుడు, తండ్రి : ... డి.నెం.21-11-11, ... భీమవరం, ప.గో.జిల్లా, ఆం.ప్ర-534201. హామీదారు : శ్రీ యాతం వీర వెంకట సూర్యనారాయణ, తండ్రి : రామారావు, డి.నెం.14-6-6, ... భీమవరం, ప.గో.జిల్లా, ఆం.ప్ర-534201. బకాయి మొత్తం : రూ.30,52,670.85 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : ... 915.84 చ.గ.లు ... 128.33 చ.గ.లు ...
రిజర్వు ధర : రూ.31,32,000/- ధరావత్తు : రూ.3,13,200/-

2 ... బకాయి మొత్తం : రూ.29,42,569.72 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ...
రిజర్వు ధర : రూ.29,92,000/- ధరావత్తు : రూ.2,99,200/-

ఏలూరుపాడు బ్రాంచ్ ఫోన్ : 08816-245379

4 ... బకాయి మొత్తం : రూ.13,21,450.38 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ...
రిజర్వు ధర : రూ.11,70,900/- ధరావత్తు : రూ.1,17,090/-

పాలకొల్లు బ్రాంచ్ ఫోన్ నెం.08814-224482

6 ... బకాయి సొమ్ము : రూ.58,65,604/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ...
రిజర్వు ధర : రూ.35,00,000/- ధరావత్తు : రూ.3,50,000/-

7 ... బకాయి మొత్తం : రూ.63,09,208.22 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ...
రిజర్వు ధర : రూ.35,00,000/- ధరావత్తు : రూ.3,50,000/-

తుందుర్రు బ్రాంచ్ (09841)

8 ... బకాయి మొత్తం : రూ.14,44,794.41 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ...
రిజర్వు ధర : రూ.8,19,000/- ధరావత్తు : రూ.81,900/-

తణుకు బ్రాంచ్ ఫోన్ నెం.08819-228699, 223299

9 ... బకాయి సొమ్ము : రూ.9,55,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ...
రిజర్వు ధర : రూ.6,25,77,000/- ధరావత్తు : రూ.62,57,700/-
...
రిజర్వు ధర : రూ.77,33,000/- ధరావత్తు : రూ.7,73,300/-
...
రిజర్వు ధర : రూ.7,18,61,000/- ధరావత్తు : రూ.71,86,100/-

ఇ-వేలం తేది మరియు సమయం: 26-04-2023 ఉ.11.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

... https://ibapi.in ... www.unionbankofindia.co.in ... www.mstcecommerce.com

తేది : 08-04-2023, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

ADMISSION

■ B.Ed special Education Management &Spot Admission :Eligibility :P.G or degree with 50%marks for OC and 45% marks for BC ,SC ,ST Last Date:12-4-23, Ph : 9440119828, 9491220349, Kakinada. [C-781497]

REALESTATE

HOUSE FOR SALE

■ ఏలూరు శ్రీ బాలాజీ హౌసింగ్ సొసైటీ పోలీస్ కాలనీ దగ్గరలో DUPLEX HOUSES, NORTH,WEST FACING క్లియర్ టైటిల్ తో అమ్మకమునకు కలవు.సంప్రదించండి. 99488 47689,95535 11126 [P-775]

FLAT FOR SALE

■ భీమవరం, నాచువారి సెంటర్‌కు దగ్గరలో గల పెద కుమ్మర్లవీధిలో రెండు పోర్షన్‌ల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర: 8639386989 [P-1214536]

BULDING FOR SALE

■ భీమడోలు జంక్షన్ స్టేట్ బ్యాంక్ దగ్గరలో మెయిన్ రోడ్డుకి చేర్చి 144 చ॥గ॥ల 25 వేలు రెంట్స్ వస్తున్న రెండు ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకము. సంప్ర: 6304686230 [P-1214879]

LAND FOR SALE

■ తణుకు వీరభద్రపురం మున్సిపాలిటీ వెల్పూరు రోడ్డుని ఆనుకొని ఉన్న కమర్షియల్ సైట్ 1368 చ॥గ॥ స్థలం ఏక మొత్తంగా కాని రెండు బిట్లుగా కాని అమ్మబడును. సంప్ర: 9247739337 [P-1214971]

■ దిప్పకాయలపాడు కొయ్యలగూడెం 22 ఎకరాల పామాయిల్ పొలం 2 బోర్ల నీటి వసతితో అమ్మకమునకు కలదు. Ph: 9640999723 [HA-10775]

SERVICES

■ డాక్టర్ VSN రాజు MBBS (Ex మిలట్రీ డాక్టర్ గారు) ఫీజులేదు. అన్ని వ్యాధులకు ఉచితంగా చూసెదరు. జూబ్లీ వంతెన వీధి, నరేంద్ర సెంటర్, తణుకు. సంప్ర: 9393286286 [P-1216791]

BUSINESS OFFER

■ A Personal Call for Franchisee and Business Partners & we Welcome Investors and Brand Developers Cont: 8143514395 [H-797451]

WANTED

■ టీ, టిఫిన్స్, ఫ్రూట్ జ్యూస్, చాట్, పానిపూరీ, పావ్ బాజి వడా పావ్, బిర్యాని, చెఫ్ మాస్టర్స్ కావలెను. అడ్రస్: ఏలూరు. ఫోన్ : 63033 74522 [P-1214609]

■ ఇంటర్మీడియట్ విద్యార్హత, నెలకు రూ. 20000/- జీతం+భత్యం తో ప్రూటీ కంపెనీ లో Sales Representative గా పనిచేయుటకు ఉద్యోగాలున్నవి. సంప్ర: 9948556586, 9948231707 [P- 802]

■ Lady Teachers to Teach Primary classes all subjects Q.D.Ed, B.Ed, PG Degree Variant primary School R.R.Pet Eluru. Ph:94902 93441, 99085 43399 [P-1214607]

■ Fresh MBA, GRADUATES OR ANY DEGREE, MARKETING WORK AWESOME SALARY 30000 AND CAREER. Call: 9502544944 [P-1214972]

■ స్టేట్ బ్యాంక్ లైఫ్ రాజమండ్రిలో అడ్వైజర్ల నియామకం. అర్హత : 10th. వయస్సు 30 ఆపైన. ఆసక్తి గల అభ్యర్థులు సంప్ర॥ రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలకు, పోస్టల్ మరియు రియల్ ఎస్టేట్ ఏజెంట్స్‌కు ప్రాధాన్యత. ✆ : 94905 94545 [R-932]

■ వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను వారి ఇంటివద్దే ఉంటూ వారి అన్నిపనులను చూసుకొనుటకు ఆయాలు, కేర్ టేకర్స్, నర్సులు M/F కావలెను. జీతం :15-25K, VJA ✆ 94942 25282, 72070 72559 [B-018]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785702]

■ గుంటూరు దగ్గర గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ తెలిసిన జూనియర్ లాయర్స్ మరియు డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 9666114383 /7207007725 [G-779538]

■ మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Contact : Mega Group Man Power & Security. Cell : 70326 10569, 70931 25169 [HA-5483]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 16k - 18k ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258889 [HA-1164]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995984445 [H-17]

■ Wanted Marketing Executives For Realestate Ltd Company Work In Hyderabad only 5 hours with accommodation. 12000/- Salary. Contact: 7675869451 [HA-92803]

■ రాఘవి హోంకేర్ సర్వీస్ Govt Reg. పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, ANM, GNM, నర్సులు స్త్రీ/పు కా. జీ: 15-45 వేలు, రూం+ఫుడ్ ఫ్రీ & (ఏజెంట్స్ కావలెను) 8977842502 [H-797563]

■ Wanted Electrical & Instrumentation Engineer 3-5 experience with B.Tech Electrical 30-50K per month salary Location : Pedavegi, Eluru Dist : West Godavari Contact : Pre Unique India Private Limited, 6305945778 [HA-6100]

■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగ వారికి, వయస్సు 20-50, 10th పాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పనిచేయ్యాలనుకుంటే సంప్ర: 8019520131, 9966732006 [G-6803]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.